




# మనం
## ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 23 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 10


# మైనార్టీల అభివృద్ధికి కృషి



- 9 ఏళ్లలో 13 వేల కోట్ల ఖర్చు
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు..
- గొల్లగూడెంలో ముస్లింల ప్రార్ధనలు
- ఆత్మీయంగా ఒకరినొకరు ఆలింగనం



**ఖమ్మం, ఏప్రిల్ 22(మనం బ్యూరో) :** రాష్ట్ర ప్రభుత్వం ముస్లీంల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. రంజాన్ పండుగ సందర్భంగా ఖమ్మం నగరం లోని గోల్లగుడెం ఈద్గా ప్రార్ధనలో మంత్రి పాల్గొని నమాజ్ చేశారు. అనంతరం ముస్లిం సోదరులను ఆత్మీయ ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది, అల్లా దయతో ప్రజాలంతా సుఖసంతోషాలతో ఉండాలని, అల్లా బోధనలు సమాజానికి ఆదర్శమన్నారు. సమాజానికి ఉపయోగడే అల్లా బోధనలను ప్రతీ ఒక్కరూ పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల పండుగలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని, రాష్ట్రంలో సర్వమత సామరస్యంతో ఉందన్నారు.ముస్లింల అభివృద్ధికి రూ.వేల కోట్ల నిధులు, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తూ.. సీఎం కేసీఆర్ పరిపాలన దేశానికి రోల్మోడల్గా నిలిచిందన్నారు.గతంలో ఉన్న ప్రభుత్వాలు మైనార్టీలను ఓటు బ్యాంక్ లా మాత్రమే చూశారని, వారి సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సర్వమత సామరస్యం పరిఢవిల్లుతున్నదని, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే విధంగా ప్రభుత్వం కుల, మతాలకు అతీతంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నదన్నారు. గంగా జమునా తేహజీబ్ సంస్కృతికి తెలంగాణ నేల ప్రసిద్ధి అన్నారు. లౌకికవాదాన్ని, మత సామరస్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్య, ఉపాధితో పాటు పలు రంగాల్లో ఆసరానందిస్తూ ప్రభుత్వం ముస్లింలకు భరోసాగా నిలిచిందన్నారు. స్వయం పాలనలో గడచిన తొమ్మిదేండ్ల కాలంలో మైనారిటీ సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 13 వేల కోట్లు కేటాయించి ఖర్చు చేస్తున్నదన్నారు. తెలంగాణలో అమలవుతున్న ముస్లిం మైనారిటీ అభివృద్ధి మోడల్ను దేశవ్యాప్తంగా విస్తరింపచేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముస్లింలకు షాదీముబారక్, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు, రంజాన్ కానుకగా దుస్తులు పంపిణీ, 408 మైనార్టీ గురుకుల పాఠశాలలను నెలకొల్పిన ఘనత కేసీఆర్దే అని వివరించారు. ఈద్గా చుట్టూ ప్రహరీ నిర్మించాలని పలువురు ముస్లిం మత పెద్దల విజ్ఞప్తి మేరకు స్పందించిన మంత్రి అజయ్ కుమార్ ఆయా నిర్మాణంకు అయ్యే అంచనా చేయించి తన సిడిపి నిధుల నుండి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఆనందోత్సహాలతో కుటుంబసమేతంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని, ముస్లిం సోదర, సోదరీమణులకు మరోసారి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు మంత్రి తెలియజేశారు.

## మడుపల్లిలో వృద్ధ దంపతులు ఆత్మహత్య

- కుటుంబ కలహాలతో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం



**మధిర, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** శుక్రవారం తెల్లవారుజామున మడుపల్లి గ్రామంలో ఇద్దరు వృద్ధ దంపతులు పుచ్చకాయల చిన్న నరసింహయ్య(85 )సంవత్సరాలు, పుచ్చకాయల గౌరమ్మ(75) ఇద్దరు కూడా కుటుంబ కలహాల వల్ల పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డారు. చికిత్స పొందుతూ ఇద్దరూ చనిపోవడం జరిగింది వారి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## రంజాన్ వేడుకలకు ప్రభుత్వ విప్ రేగా హాజరు

**మణుగూరు, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** మణుగూరు పట్టణం లోని సిఎస్పి వద్ద గల ఉన్న ఈద్గా దగ్గర ఏర్పాటుచేసిన రంజాన్ పండుగ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , పినపాక శాసనసభ్యులు , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం ప్రజానీకానికి సీఎం కేసీఆర్ అండగా ఉంటారని ముస్లింల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముబారక్ పథకం ద్వారా ప్రతి పేదింటి ముస్లిం 2లో...



## యథేచ్చగా అక్రమ ఇసుక రవాణా

- ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు
- పట్టించుకోని అధికారులు

వివరాలు 2లో..

# యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా

## – ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలింపు

## – పట్టించుకోని అధికారులు

**ముదిగొండ, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ఇసుకకు అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా అక్రమ రవాణా చేస్తున్నారు మండల పరిధిలోని మునేరి పరిహార ప్రాంతం పెద్దమండవ గంధసిరి ప్రాంతాల్లో ఇసుకను విపరీతంగా తవ్వి తరలిస్తున్నారు. వీరికి క్షేత్రస్థాయి పోలీస్ రెవెన్యు అధికారుల అండదండలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇసుకను రాత్రి వేళల్లో విపరీతమైన వేగంతో ట్రాక్టర్లలో తరలిస్తుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టించుకునే నాధులే లేడు. రాత్రిళ్ళు ఇంటిదగ్గర ఖాళీ ప్రదేశాల్లో నిలువ చేసి వాటిని అధిక ధరలకు అమ్ముతున్నారు. ఇలా డబ్బులకు అలవాటు పడి ఇసుక అక్రమ రవాణా చేయకుండా ఉండలేకపోతున్నారు. అధికారులు వస్తున్న సమాచారాన్ని స్థానిక తాసిల్దార్ కార్యాలయం పోలీస్ స్టేషన్ వద్ద వారికి సంబంధించిన వారు నిఘా పెట్టి అధికారులు లేని సమయంలో వెంట వెంటనే తరలిస్తున్నారు. అధికారులు వస్తుంటే వెంటనే ఇసుక ట్రాక్టర్లను మామిడి తోటల్లో ఊరికి ప్రాంతాల్లో అక్కడికి తరలించి అధికారి వెళ్ళిపోగానే మళ్లీ ట్రాక్టర్లు బయలుదేరుతాయి. దీనికి తోడు ఆంధ్ర నుంచి విపరీతమైన ట్రాక్టర్లు ఖమ్మం ముదిగొండ వెంకటగిరి వరంగల్ క్రాస్ రోడ్ గజ్జల ప్రాంతాలకు రాత్రి వేళలో అది వేగంగా ట్రాక్టర్లు వస్తున్నాయి ప్రజలు అనేకసార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్నాడు లేడని ప్రజలు వాపోతున్నారు.



### చర్యలు తీసుకుంట్టాం : తహాశీల్దార్ శిరీష

మ దృష్టికి వచ్చిన వెంటనే చట్టపరి చర్యలు తీసుకుంటాం. నెల రోజులు పాటు రాకుండా ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నామని అన్నారు.




### కఠిన చర్యలు : ఎస్ఐ గజ్జల నరేష్

ఇసుక రవాణా అక్రమంగా చేపడితే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇసుక ట్రాక్టర్లను కోర్టుకు రాస్తున్నట్లుగా తెలిపారు

# మండల వ్యాప్తంగా ఘనంగా రంజాన్ వేడుకలు

**గార్ల, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముస్లిం సోదరుల రంజాన్ ఉపవాసాలు శుక్రవారంతో ముగిశాయి. నెలవంక కనిపించినట్టు ఇమామ్లు



ప్రకటించడంతో రంజాన్ వేడుకలు శనివారంనాడు మండల వ్యాప్తంగా అట్టహాసంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రములోని ఈద్గా వద్ద ప్రార్ధనలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుండంతో ముస్లిం సోదరులు ఉదయాన్నే స్థానిక ఈద్గా వద్దకు చేరుకోని భక్తి శ్రద్దలతో ప్రార్ధనలు నిర్వహించి మతంతో సంబంధం లేకుండా ముస్లింలు ప్రతి ఒక్కరు చిన్న పెద్ద అన్న తారతమ్యాలు లేకుండా ఆలింగనం చేసుకోని శుభాకాంక్షలు తెలయజేసుకుంటు స్వీట్స్ పంచుతూ తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు.

# ఘనంగా సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** సిపిఐ ఎంఎల్ 54వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శనివారం మహబూబాబాద్ మండలం కంబాలపల్లి సంద్రాల గూడెం గ్రామాలలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జెండాలు ఎగరడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భంగా రివిజనిస్టు విధానాల ను వ్యతిరేకిస్తూ, పార్లమెంటరీ పందా ను తిరస్కరించి భారత పీడిత ప్రజల విముక్తికి దీర్ఘకాలిక సాయుధ పోరాట పందానే సరైనమార్గమని భారత విప్లవకారులు సి పి ఐ ఎం ఎల్ పార్టీని స్థాపించారని అన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా దున్నేవానికి భూమి లక్ష్యంగా పోరాడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పర్వత కోటేష్ తెలబోయిన లక్ష్మయ్య గ్రామ నాయకులు కామ్రేడ్ కసనబోయిన ఐలయ్య లింగంపల్లి లింగయ్య యాకయ్య నారాయణ హుస్సేన్ దుర్గయ్య కత్తుల విజేందర్ సురేష్ నరసయ్య పూణెం రమేష్ హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకలకు

(మొదటి పేజీ తరువాయి)

ఆడబిడ్డల కు లక్ష 116 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు, ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన అన్నారు, రంజాన్ ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని దైవ ప్రార్ధనలు ఉపవాస దీక్షలు జీవనశైలిని మార్చుతున్నాయన్నారు, అందరికీ అల్లా దీవెనలు ఉండాలని ఆకాంక్షించారు, రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు, మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని సర్వ మతల సంప్రదాయాలకు ఆచార వ్యవహారాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని ఆయన అన్నారు, అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ప్రభుత్వాన్ని దేనానన్నారు,

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్మన్ కోరం

**ఇల్లందు, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణంలో గల పలు ఈద్గా ల వద్ద శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ . కోరం కనకయ్య పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదినశుభాకాక్షలుతెలియజేసారు.అతి పవిత్రమైన రంజాన్ పర్వదినం మనందరిలో సోధరభావాన్నీ పెంపొందించి,మనలో కొత్త ఉస్థాహాన్ని నింపాలని ఆకాంక్షించారు. నెలరోజులు కఠిన ఉపవాసదీక్షలు, దానధర్మాలు,ఆధ్యాత్మిక సందేశాలతోకొనసాగి మహ్మద్ ప్రవక్త 'లా ఇల్లాహ ఇల్లాల్ల' అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాలనుండి కాపాడేందుకు సృష్టించిన ఈ రంజాన్ మాసమును ముగించుకొని ఈద్ –ఈల్ – ఫిత్ర్ (రంజాన్ పర్వదినం) జరుపుకుంటున్న ముస్లిం సహోదరులందరికీ హృదయపూర్వక ఈద్ ముబారక్ ...!!ఈద్ –ఉల్ – ఫిత్ర్ (రంజాన్ పండుగ )మానవుల్లో అత్యున్నత మానవీయ విలువలను ,పరస్పర ప్రేమానురాగాలను పెంపొందిస్తుంది. ఎరోపకారగుణాన్ని, సహనం,త్యాగం,కరుణ,సానుభూతి భావాలను ప్రోదిచేసి సమాజంలోసమానత్వం ,సోదరభావం, సామరస్య వాతావరణాన్ని సృజిస్తుంది. విశ్వమానవ సౌభాతృత్వాన్ని పెంపొందిస్తుంది. కనుక రంజాన్ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని..నెల్లాళ్ళ శిక్షణ ప్రభావం



భావిజీవితంలో ప్రతిఫలించాలని..మళ్ళీ రంజాన్ వరకు ఈ తీపి అనుభూతులు మిగిలి ఉండాలని..అల్లాహ్ సమస్త మానవాళినీ సన్మార్గ పథంలో నడిపించాలని,పుడమిపై శాంతి వర్ధిల్లాలని.. యావత్ ప్రపంచం సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మనసారా కోరుకుంటూ.....!ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యాక్రమంలో వారివెంట ఎంపీటీసీలు మండలరాము, పూనెంసురేందర్,నాయకులు మడుగు సాంబమూర్తి,చిల్లా శ్రీనివాసరావు, తాటి బిక్షం, ఊరుగొండ దనుంజయ్, చిలివెరు రమేష్,ఆమదాల ప్రసాద్, రావూరి సతీష్,గుగ్లోత్ నాగార్జున,ప్రసన్న కుమార్ యాదవ్,మునుగంటి వీరాస్వామి,శివరాత్రి ఎల్లయ్య,శేఖర్, తదితరులు పాల్గొన్నారు....

# అధిక ధరలకు మద్యం.. వైన్ షాప్ సీజ్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఓ వైన్ షాపును ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆకస్మిక తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది.మండలంలోని వైన్ షాప్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి ఎమ్మార్పీ ధరలపై అధిక రేట్లకు లిక్కర్ అమ్ముతున్నారని జిల్లా ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది.గత 15 రోజులలో వైన్ షాప్ యజమానులు కొందరు ప్రైవేట్ వ్యక్తులను పురమాయించుకొని బెల్ట్ షాపులలో తనిఖీల పేరుతో ఓ వికలాంగుడు పై దాడి చేసి వారిని అసభ్య పదజాలంతో దూషించడం ఇంట్లో ఆడవారిని సైతం ఇష్టం వచ్చినట్టు బూతులు తిడుతూ ఇంట్లో ఉన్న సామాన్లను చిందర వందరంగా పడేస్తున్నారాని బాధితుడు పేర్కొన్నాడు.శుక్రవారం రోజున స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పోలీస్ అధికారులు కేసు నమోదు చేయకపోవడంవల్ల బాధితుడు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం ముందు ధర్నాకు దిగడంతో ఎక్సైజ్ సీఐ ఆదేశాల మేరకు ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీ చేసి సీజ్ చేయడం జరిగింది. పలుసార్లు వైన్ షాప్ ఓనర్లు ప్రైవేట్ వ్యక్తులను పురమాయించి వివిధ గ్రామాల బెల్ట్ షాపు నిర్వాహకులను బెదిరిస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.





మండల పరిధిలోని వైన్ షాప్ యజమానులు ఎక్సైజ్ అధికారులకు ఆమ్యామ్యాలు ముట్టడం వల్లనే ఒక కేసు కూడా వారిపై నమోదు కాలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

# మైనార్టీల్లో నూతనోత్సాహం నింపిన మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్

**మహబూబాబాద్ టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ మైనారిటీ సోదరుల్లో నూతనోత్సాహం నింపారు.... మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఈద్గా వద్ద దాదాపు గంట పాటు ప్రతి ఒక్కరిని పలకరించి ..' ఈద్ ముబారక్ బాయ్ అంటూ... షూకిరియా బయ్య.... ఖరియాత్ సే బాయ్ సాబ్ అంటూ ఆనందం తో అలాయ్ బలాయ్ చేసుకున్నారు...మహబూబాబాద్ జిల్లా లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల ఆహ్వానం మేరకు ఇంటికి వెళ్లి వారు ఇచ్చే అతిథ్యాన్ని స్వీకరించి ,వారితో ఆనందంగా గడిపారు.. మైనార్టీల్లో నూతన ఉత్సాహన్ని నింపారు...ఈసందర్భంగా పలువురు మైనార్టీ నాయకులు ' మేరా బాయ్ జనాబ్ బలరాం నాయక్ సాబ్ కా బహుత్...బహుత్ షూకిరియా ...బలరాం నాయక్ సాబ్ ని ఆ అల్లాహ్ చల్లగా చూడాలని ' కోరుకున్నారు... అనంతరం బలరాం నాయక్ మాట్లాడుతూ ముస్లిం సోదర,సోదరీమణులకు ఆ అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని,అందరి ఇళ్లలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని కోరారు...



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శంకర్ నాయక్

**కేసముద్రం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :**కేసముద్రం మండలంలోని క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 15 మంది బాధితులకు మంజూరైన (4,85,500 విలువైన చెక్కులన ఎమ్మెల్యే శంకర్ నాయక్ పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం రూపొందించిన పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, జిల్లా నాయకులు రావుల రవిచందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కమాటం శ్రీనివాస్, రైతు కో ఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, జిల్లా నాయకులు సత్యనారాయణ రావు, మోడెం రవీందర్, వీరు నాయక్, హరీష్ నాయక్, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ ముఖ్యనాయకులు, తదితరులు, పాల్గొన్నారు



# 24న ఖమ్మంలో జరిగే నిరుద్యోగ నిరసన ర్యాలీ జయప్రదం చేయండి

## – మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రంలో పేపర్ లీకేజీతో విద్యార్థుల నిరుద్యోగుల జీవితాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటలాడుకుంటున్నాయని ఆ పేపర్ లీకేజీ కి సంబంధించిన నిందితులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈనెల 24న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఏఐసీసీ సభ్యులు సంభాని చంద్రశేఖర్ తెలిపారు. సత్తుపల్లిలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంభాని మాట్లాడుతూ నిరుద్యోగుల నిరసన ర్యాలీ ఖమ్మం పట్టణం, ఇల్లందు క్రాస్ రోడ్డు దగ్గర నుండి పాత బస్టాండ్ వరకు జరుగుతుందని, ఈ ర్యాలీకి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి హాజరు కానున్నారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత లక్షలలో ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. అధికారంలోకి రాగానే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని మాయ మాటలు చెప్పి నేటికీ తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నా ఏ ఒక్క ఉద్యోగస్తుని కూడా రెగ్యులర్ చేయకపోవడం దారుణం పేర్కొన్నారు. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకొని... ఈనెల 24న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరుద్యోగ నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజ్, గోళ్ళ అప్పారావు, అలావత్ వెంకటేశ్వరరావు, కాలం కృష్ణ, రాయల కోటేశ్వరావు, తోట రాజేష్, శివ బాబూరావు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధనలో పాల్గొన్న మాజీ మంత్రి సంభాని



**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** సత్తుపల్లి పట్టణం జవహర్ నగర్ రోడ్డు నందు ఈద్గా జామే మసిజిద్ నందు ఏఐసీసీ సభ్యులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేకప్రార్ధనలో పాల్గొన్నారు. మతసామరస్యానికి, సమానత్వానికి ప్రతీకగా ఈ రంజాన్ పండుగ జరుపుకుంటారని తెలుపుతూ ముస్లిం సోదర, సోదరీమణులందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొర్రపాటి సాల్మన్ రాజు, సత్తుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివ వేణు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోళ్ళ అప్పారావు, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు హలావత్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాలం కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట రాజేష్, రాయల కోటేశ్వరావు, జనార్ధన్, సత్తుపల్లి మండల మైనార్టీ నాయకులు ఎండీ మన్వర్ హుస్సేన్, సదర్ సదర్ మొహర్రం హుస్సేన్, హుస్సేన్, మక్బూల్ పాషా, ఫాయాజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిజాన్ని విస్తృత పరిచిన లెనిన్

## – సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** కారల్‌మార్క్స్ అందించిన మార్క్సిజం సిద్ధాంతాన్ని విస్తృత పరిచి రష్యాలో సామ్యవాదసమాజాన్ని నిర్మించిన లెనిన్ నిత్యస్మరణీయుడని సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటుప్రసాద్ తెలిపారు. కొన్ని శక్తులు సమాజాన్ని విచ్చిన్నం చేయాలని ప్రయత్నిస్తున్నప్పుడు ఐక్యపోరాటాలతో విచ్చిన్నకర శక్తులను అడ్డుకోవాలన్న లెనిన్ సూత్రాన్ని కమ్యూనిస్టులుగా నిరంతరం మననం చేసుకోవాలన్నారు. 154వ లెనిన్ జయంతి సందర్భంగా శనివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు దండి సురేష్, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, లతాదేవి, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, సి.హెచ్.సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, జె.రంజిత్‌కుమార్, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా చైతన్యంతోనే సమాజ మార్పు

## – స్ఫూర్తినిచ్చిన ప్రజా పోరు యాత్ర : బాగం హేమంతరావు




**ఖమ్మం, ఏప్రిల్ 22 (మనం బ్యూరో) :** ప్రజా చైతన్యంతోనే సమాజ మార్పు త్వరితగతిన సాధ్యపడుతుందని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. 8 రోజులపాటు సాగిన సి.పి.ఐ ప్రజా పోరుయాత్ర ప్రజల్లో స్ఫూర్తి నింపిందని ఆయన తెలిపారు. ప్రజా పోరు యాత్రలో పాల్గొన్న సి.పి.ఐ కార్యకర్తల ఆత్మీయ సమావేశం శనివారం స్థానిక సి.పి.ఐ కార్యాలయం గిరిప్రసాద్‌భవన్‌లో తోట రామాంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ జిల్లాలలో ఏప్రిల్ 14న ప్రారంభమైన యాత్ర సత్తుపల్లి, వైరా, మధిర, ఖమ్మం నగరం సహా 20మండలాలలో జరిగిందన్నారు. ఈ సందర్భంగా 12 చోట్ల సభలను నిర్వహించడం జరిగిందన్నారు. 200 కి.మీ మేర పాదయాత్ర నిర్వహించడం జరగిందని, 8 లక్షల మందికి పార్టీ చేపట్టిన కార్యక్రమ ఎజెండాను చేరవేయడం జరిగిందన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో ఈ కార్యక్రమంలో సి.పి.ఐ జిల్లాకార్యదర్శి పోటు ప్రసాద్, సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితిసభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రాబాబు, లతాదేవి, కొండపర్తిగోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, సి.హెచ్.సీతామహాలక్ష్మి, మిడికంటి వెంకటరెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, మేకల శ్రీనివాసరావు, జె.రంజిత్‌కుమార్, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ విప్లవ మార్గదర్శి లెనిన్

## – సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు



**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు జరిగిన ప్రతి ప్రజా ఉద్యమంలో, మనిషి తన విముక్తి కోసం సాగించిన ప్రతి విప్లవ పోరాటంలో లెనిన్ మార్గదర్శిగా నిలిచాడని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన లెనిన్ 153వ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. లెనిన్ తాను జీవించిన 54 సంవత్సరాల కాలంలో నిత్యం పీడిత ప్రజల కోసం ఆలోచించాడని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేందుకు అవసరమైన ఒక నూతన సామాజిక వ్యవస్థను నిర్మించేందుకు కృషి చేశారని తెలిపారు. అందుకోసం అవసరమైన సైద్ధాంతిక కార్యాచరణను, విప్లవ కార్యాచరణను ఆయన రూపొందించారని అన్నారు. వీటి ఆధారంగా విప్లవాన్ని విజయవంతం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రం, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటి సభ్యులు యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, మేరుగు సత్యనారాయణ, బండి పద్మ, దొంగల తిరుపతిరావు, మడుపల్లి గోపాల్‌రావు, కొండబోయిన నాగేశ్వరరావు, పి.ఝాన్సీ, మాదినేని రమేష్, పి.రమ్య, గుడవర్తి నాగేశ్వరరావు, తాళ్ళపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# తడిచిన ధాన్యం, మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

## – తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు

**ఖమ్మం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** రాష్ట్ర వ్యాపితంగా శుక్రవారం కురిసిన ఆకాల వర్షానానికి తడిచిన ధాన్యం, మొక్కజొన్నలను తక్షణం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. గిరిప్రసాద్‌భవన్‌లో శనివారం జరిగిన రైతుసంఘ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని హేమంతరావు మాట్లాడుతూ వర్షాలకు అనేక జిల్లాలలో కల్లాలలో ఉంచిన ధాన్యం తడిచి పోయిందని కోతకు వచ్చిన పొలాలు సైతం అకాల వర్షాలకు దెబ్బతిన్నాయని ఆయన తెలిపారు. మొక్కజొన్న, మామిడి పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వమే తడిచినధాన్యం, మొక్కజొన్నలను కొనుగోలు చేయాలన్నారు. మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. మిడికంటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, నాయకులు ఏపూరి రవీంద్రబాబు, శాఖమూరి శ్రీనివాసరావు, కూచిపుడి రవి, బాగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# రూ. 4 కోట్ల 20 లక్షల బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మెచ్చా

**ములకలపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాలనలో మండలంలో అభివృద్ధి పరుగులు పెడుతుంది.మండల పరిధిలోని జగన్నాథపురం – చాపరాలపల్లి హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటుకు 4కోట్ల 20లక్షలు నిధులు మంజూరు చేయించారు. శనివారం నిర్మాణ పనులను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.ఒకదాని తర్వాత ఒకటి కార్యరూపం దాలుస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. అనంతరం సూరంపాలెం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షులు మోరంపుడి అప్పారావు నివాసం వద్ద బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి నాయకులు తప్పక తీసుకువెళ్లాలని సూచించారు. 25వ తేదీన జరగనున్న నియోజకవర్గ స్థాయి సమావేశం మరియు మండలాల వారీగా జరగనున్న ఆత్మీయ సమ్మేళనాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు,ఎంపీటీసీ, సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బచ్చొడులో సీపీఐ ఎం.ఎల్ పార్టీ ఆవిర్భావ దినం



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** రష్యాలో కార్మిక వర్గ నియంతృప్త రాజ్యాన్ని స్థాపించిన ప్రపంచ పీడిత ప్రజల విముక్తి పోరాట యోధుడు,1917 రష్యాలో బోల్సివిక్ విప్లవాన్ని విజయవంతం చేసిన కామ్రేడ్ వి.ఐ.లెనిన్ 153 వ, జయంతి, సీపీఐ(ఎంఎల్) 54 వ,ఆవిర్భావ దినం ను ఏప్రిల్ 22 నాడు తిరుమలాయపాలెం మండలం బచ్చొడు లో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ కార్యదర్శి అడేపు నగేష్ జండా ఎగుర వేశారు ఈ కార్యక్రమానికి సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ నాయకులు జి. వీర స్వామి,బిక్షం,శ్రీరాములు, రామక్రిష్ణ,గురవయ్య,సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంట నష్టాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** తిరువమలయ పాలెం మండలంలో శుక్రవారం రాత్రి ఈదురు గాలులు, అకాల వర్షానికి వివిధ గ్రామాలలో నెలకొరిగిన మొక్క జొన్న పంటను జిల్లా వ్యవసాయ అధికారుల ఆదేశాలు మేరకు క్షేత్ర స్థాయిలో శనివారం మండల వ్యవసాయాధికారి ఎన్ సీతారామరెడ్డి పరిశీలించారు. మండలంలో 318 రైతుల పంట 469 ఎకరాల విస్తీర్ణం నష్టపోయినట్టు ప్రాథమిక అంచనాగా గుర్తు చేశారు. అధిక మోతాదులో తాళ్ళచెరువు, తెట్టెలపాడు, తిరుమలాయపాలెం గ్రామాలలో నష్టపోయినట్టు ఆయన తెలిపారు.పూర్తినష్టం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పంట నష్టాన్ని నమోదు చేస్తామని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేసిన టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

### – జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరయ్య




**భద్రాచలం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, భద్రాచల శాసనసభ్యులు పొదెం వీరయ్య మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాలు కోసం ఎంతోమంది అమరవీరుల ఆత్మబనిధానాలతో ఏర్పర ఏర్పడిన తెలంగాణలో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయక ఎంతో మంది నిరుద్యోగులుగా మిగిలిరు అని అన్నారు. ఏప్రిల్ –24వ తారీఖున పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మం వేదికగా జరగబోయే నిరుద్యోగ నిరసన ర్యాలీకు....భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ వారు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారు,ప్రజా సంఘాల నాయకులు,నిరుద్యోగులు అత్యధిక సంఖ్యలో హాజరై నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేసేందుకు ఖమ్మం తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, పిసిసి జనరల్ సెక్రటరీ ఆవుల రాజిరెడ్డి,పినపాక మరియు అశ్వరావుపేట సమన్వయకర్త, పిసిసి సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగ సతీష్,సరెళ్ళ వెంకటేష్, పినపాక నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు పిసిసి సభ్యులు చందా సంతోష్,బట్ట విజయ్ గాంధీ,భజన సతీష్మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ వేడుకలు

### – పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు



**మధిర, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** మధిర పట్టణ కేంద్రంలో చెరుకుపల్లి వారి వీధిలో టీచర్ షేక్ మదర్,షేక్ చాంద్ బేగం ఏర్పాటు చేసినటువంటి రంజాన్ వేడుకలకు ముఖ్యఅతిథిగా స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి హాజరై షేక్ మదర్ చాంద్ బేగం మరియు వారి సహచర ఉపాధ్యాయులతో కలిసి వారి ఆతిథ్యాన్ని స్వీకరించి వారి కుటుంబానికి ఎల్లవేళలా అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుని వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయులు హాజరైనారు.

## కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదం

### – కేంద్ర విధానాలపై ప్రజలను సమీకరించి పోరాడాలి : తమ్మినేని




**ఖమ్మం, ఏప్రిల్ 22 (మనం బ్యూరో) :** కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్, మతతత్వ ఎజెండా దేశానికే ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం విమర్శించారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవనంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి అధ్యక్షతన జరిగిన సిపిఎం జిల్లా కమిటి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల పేదలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదన్నారు. ఎలాంటి చర్చ లేకుండానే పార్లమెంట్ ఆమోదించిందని అన్నారు. ప్రజలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చలేదని, నిరుద్యోగం తీవ్రంగా వున్నా, తగ్గించే చర్యలు చేపట్టలేదని విమర్శించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రజాస్వామిక హక్కులు కాలరాయ బడుతున్నాయని, పోలీసుల రాజ్యం నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అప్రజాస్వామిక పాలన సాగుతుందని చెప్పారు. పాఠ్య పుస్తకాల నుంచి గాంధీ, అబ్దుల్ కలామ్ ఆజాద్, నెహ్రూ వంటి స్వాతంత్ర్య సమరయోధుల చరిత్రను తొలగిస్తున్నారని అన్నారు. వారిని బిజెపి గౌరవించడం లేదన్నారు. లౌకికకతత్వంపై దాడి చేస్తుందని విమర్శించారు. గవర్నర్ వ్యవస్థ ద్వారా ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని చెప్పారు. కేరళలో ప్రజలకు నాణ్యమైన విద్య అందించే విధానం అమల్లో ఉందన్నారు. డిజిటల్ విద్య పేదలకు అందుతుందని వివరించారు. విశ్వ విద్యాలయాల వరకు నాణ్యమైన విద్యను అందించేందుకు కేరళ అసెంబ్లీ బిల్లులను పంపినా, గవర్నర్ వాటిని ఆమోదించడం లేదన్నారు. తెలంగాణ, తమిళనాడులలోనూ యిదే పరిస్థితి ఉందని చెప్పారు. బిజెపిని వ్యతిరేకిస్తున్న బి.ఆర్.ఎస్.తో రాజకీయంగా స్నేహంగా ఉంటామని తమ్మినేని చెప్పారు. అదే సమయంలో ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామన్నారు. బి.ఆర్.ఎస్. తప్పులను విమర్శిస్తాం, ఒప్పులను సమర్ధిస్తామని అన్నారు. బిజెపిని అడ్డుకోవడమే తమ లక్ష్యమన్నారు. 58 జి.ఓ. ప్రకారం పేదలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.సుదర్శన్రావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, బొంతు రాంబాబు, బండి రమేష్, సిహెచ్.కోటేశ్వరరావు, భూక్యా వీరభద్రం, వై.విక్రం తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం‘ ప్రారంభించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్



**భద్రాచలం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ‘ప్రపంచ ధరిత్రి దినోత్సవం‘( వరల్ యర్త్ డే) సందర్భంగా గ్రీన్ భద్రాద్రి భద్రాచలం వారి ఆద్వర్యంలో భద్రాచలం ఎ.యస్.పి. పారితోష్ పంకజ్ చే శ్రీ అభయాంజనేయస్వామి పార్క్ ప్రాంగణంలో ఒక ప్లమోరియా మొక్క నాటి అనంతరం ‘ గ్రీన్ భద్రాద్రి కల్పవృక్షం‘ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎ.యస్.పి. పారితోష్ పంకజ్ మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి వారు గత 12 సంవత్సరాల నుండి మొక్కలు నాటటం వాటి సంరక్షణ చేయుటం ద్వారా పర్యవరణ పరిరక్షణ ఆవశ్యకతను ప్రతి ఒక్కరి భాద్యత అని ఆచరణరూపంలో తెలియజేసారని తెలిపారు. తాళ్ళూరి పంచాక్షరయ్య మాట్లాడుతూ ‘గ్రీన్ భద్రాద్రి – కల్పవృక్షం‘ పేదవారికి సేవాభావంతో నిస్వార్థంగా గ్రీన్ భద్రాద్రి వారు చేస్తున్న కార్యక్రమం ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. పాకాల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మంచి కార్యక్రమం ఏదైనా భద్రాచల పట్టణ ప్రజల సహకారం ఎప్పుడూ ఉంటుందని, ఇంతమంచి కార్యక్రమానికి మనందరి సహకారాన్ని అందిందామని తెలియజేసారు. ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు మాట్లాడుతూ‘ గ్రీన్ భద్రాద్రి – కల్పవృక్షం‘ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, 4 గంటల నుండి 6 గంటల వరకు శ్రీ అభయాంజనేయస్వామి పార్క్ వద్ద నిరుపేదలు వారికి అవసరమైన వస్తువులు వచ్చి తీసుకెళ్ళవచ్చని , అదే విధంగా మీ మీ ఇండ్లలో ఉన్న ఉపయోగపడే , మీరు ఉపయోగించని వస్తువులు 9059307455, 8886380343,9989099961, 9912769988 నంబర్లకు ఫోన్ ద్వారా కూడా తెలియజేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి జగదీష్, తెలంగాణ సైనిక బోర్డు డైరెక్టర్ తిప్పన సిద్దులు, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు కామిశెట్టి కృష్ణార్జునరావు, ప్రధాన కార్యదర్శి చారుగుళ్ళ వెంకట నాగభూషణం, కోశాధికారి శ్రీరంగం సంపత్, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, గౌరవాధ్యక్షులు జి. శివ శంకర్ రావు , పల్లింటి దేశప్ప, గోళ్ళ భూపతిరావు, భోణాల నాగ సూర్యనారాయణ, కట్టా నాగేంద్ర బాబు, భీమవరపు వెంకటరెడ్డి, గోదావరి బోర్వెల్ రంగారెడ్డి, ఉమా శంకర్ నాయుడు, కుంచాల రాజారాం , లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస రాజు , చల్లగుళ్ళ నాగేశ్వరరావు, విష్ణుమొలకల సుబ్రహ్మణ్యం, తంగేటి కృష్ణా,వీధుల రాంబాబు, బండారు తిలక్, పి.ఆర్.ఓ. కడాలి నాగరాజు, తాతోలు దుర్గాచారి ,టి.వి. చలం , రామరాజు, బత్తుల సాంబయ్య, భూషణ్ రావు, పూసం రవికుమారి , జ్యోతి ప్రియాంక, భాస్కరరావు, సీత , బి.వి.బాబు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య విద్యార్థులకు బహుమతుల వితరణ

### – విద్యార్థులు ఉన్నత ఆశయాలు కల్గి యుండాలి : మల్లెంపాటి శ్రీధర్




**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ఇటీవల ప్రకటించిన ఐఎన్టీఎస్ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్) జాతీయ పరీక్ష ఫైనల్ ఫలితాలలో భాగంగా స్థానిక మమతా హస్పిటల్ రోడ్డునందుగల శ్రీచైతన్య ఓలంపియాడ్ స్కూల్లో నిర్వహించిన అభినందన సభలో ఈ పోటీ పరీక్ష నందు విజయం సాధించిన విద్యార్థులకు శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్పర్సన్ మల్లెంపాటి శ్రీవిద్య ల్యాప్ట్యాబ్లు మరియు ట్యాబ్లు బహుకరించారు. గెలుపొందినవారిలో 3వ తరగతి చదువుతున్న పి.కృతి శ్రీ, 8వ తరగతి చదువుతున్న ముత్యాల ఆఖిలేష్ లు గ్రాండ్ ప్రైజ్గా ల్యాప్ట్యాబ్ లను దక్కించుకున్నారు. వీరితో పాటు ఆరుగురు విద్యార్థులు మొదటి బహుమతిగా ట్యాబ్లను మరియు గోల్డ్ మెడల్స్ సోంతం చేసుకున్నారు. వీరిలో 5వ తరగతికి చెందిన కందిమళ్ళ జోషిత, 6వ తరగతికి చెందిన శ్రేయష్గుప్త, 7వ తరగతికి చెందిన ఆకారపు సాయి మహేష్ మరియు పిల్లి శ్రీహాస్య, 9వ తరగతికి చెందిన కంచి మనోజ్ఞ, వనపర్తి కీర్తి లు ఉన్నారు. ఆమె ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రణాళికా బద్ధమైన కరికులమ్ను అందజేస్తూ, మంచి విలువలు కల్గిన విద్యాబోధన శ్రీచైతన్య విద్యాసంస్థలలో కల్గియుంటుందని పేర్కొన్నారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డీ.జి.యం.చేతన్ మాథుర్, ఆర్.ఐ. జయప్రకాశ్, పిన్సిపాల్స్ టి.ఎల్.యన్. శర్మ, మురళిమోహన్, ఏడుకొండలు, అకాడమిక్ ఇన్చార్జ్ నగేంద్ర, వైస్ప్రిన్సిపాల్స్ రామకృష్ణా రెడ్డి, సురేష్, డీన్స్, కె.వి.ఆర్, రాజశేఖర రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివోఏ ఐకెపి ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన జారే ఆదినారాయణ



**దమ్మపేట, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ ముందు గత మూడు రోజులుగా జరుగుతున్న వివో ఎ ఐకెపి ఉద్యోగుల సమ్మెకు నియోజకవర్గ నాయకులు జారే ఆదినారాయణ సంఘీభావం తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకెపి వివో ఏ లన్యాయమైన కోరికలను వెంటనే తీర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత మూడు రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు లేదని తక్షణమే వారి డిమాండ్ల పరిష్కరించి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు అలాగే పెండింగ్ లో ఉన్నటువంటి 9 న్యాయమైన కోర్కెలను ఆరోగ్య భీమా తదితర డిమాండ్లను పరిష్క పరిష్కరించి సే ర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పర్వతనేని ప్రసాద్ సాయిల నరసింహారావు పాషా పెద్దబాబు సంఘసాని శ్రీధర్ బాబు జెట్టి వెంకటేశ్వరరావు కోలేటి ఆదినారాయణ చాపల చెరువు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్లు అందరూ ఐక్యంగా ఉండాలి
### – ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షులు ఆలువల కరుణాకర్



**దమ్మపేట, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి ప్రకాష్ నగర్ కాలనీలో ఉన్న బైబిల్ బైబిల్ మిషన్ ప్రార్థనా ఎ ౦ ఐ ద ఐ ౦ ౦ లో జరిగినటువంటి పాస్టర్ల సమావేశంలో ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షులు అలవల కరుణాకర్ మాట్లాడుతూ పాస్టర్లు అందరూ ఐకమత్యంగా ఉండాలని ఆయన కోరారు రాష్ట్రం దేశం సుభిక్షము ఉండాలని పార్థన చెయ్యాలి అని అన్నారు పాస్టర్లుకు సమాధులు దొడ్డి కమ్యూనిటి హాలు లేక ఇబ్బంది పడు తున్నారు అని అన్నారు కనుక ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళాలి అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రిబ్యూల్ వింగ్ ఉపాధ్యక్షులు నిరీక్షణ రావు జేమ్స్ జిల్లా నాయకులు సరి హద్దుల సువర్ణ కుమార్ ఛిజి దేవయ్య మండల నాయకులు కిరణ్ కుమార్ శ్యా బాబు చంద్రం సబిస్టిన్ కిషోర్ డి. ప్రసాద్ క్రాతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ దీక్షను జయప్రదం చేయండి
### – టిపిసిసి కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు



**దమ్మపేట, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో తాటి వెంకటేశ్వర్లు నివాసంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో టీపీసీసీ కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 24 వ తారీకు సోమవారం ఖమ్మంలో సాయంత్రం నాలుగు గంటలకు జరగబోవు నిరుద్యోగ దీక్షలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొంటారు అని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం నీళ్ల నిధులు నియామకాల పేరుతో ప్రజలను విద్యార్థులను దారుణంగా మోసం చేస్తుందని అలాగే ఎంతో కాలం కష్టపడి చదివి పరీక్షలు రాసిన తర్వాత పేపర్ లీకేజ్ అవడంతో విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా తయారైందని అలాగే పరీక్షకు హాజరైన ప్రతి విద్యార్థికి లక్ష రూపాయల చొప్పున భృతి ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే ఈ కార్యక్రమంలో కావున అశ్వరావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అభిమానులు నిరుద్యోగులు పాల్గొనాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సుంకేశి వీరభద్రం జేష్ట సత్యనారాయణ చౌదరి చౌదరి అంకిత మల్లికార్జునరావు దానం నాగేంద్ర పొట్ట రాజు ఆగిరిపల్లి రాంబాబు సత్యవరపు బాలయ్య పానుగంటి సత్యం అత్తులూరి వెంకటరామారావు మురారి రాంబాబు పానుగంటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## వినాయక గుడి వద్ద అన్నదానం



**మధిర, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** ప్రముఖ న్యాయవాది దేవరపల్లి సుబ్రహ్మణ్యం జన్మదినాన్ని పురస్కరించుకొని లాయర్ జింకల రమేష్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని మెయిన్ రోడ్ లోని వినాయకుడి గుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని రమేష్ నిర్వహించారు.

# అల్లా దయవల్ల కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలి
### – కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 22 (మనం ప్రతినిధి)** : అల్లా దయవల్ల కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని, రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో ప్రియమైన పండుగని వనమా తెలిపారు.ముఖ్యమంత్రి కెసిఆర్, కేటీఆర్ ముస్లింల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వనమా తెలిపారు. రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెం బోడగుట్ట ఈద్గా ప్రార్థనలో పాల్గొని, ప్రార్థనలు చేసి, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసారు.ఎమ్మెల్యే వనమా వెంట వనమా రాఘవేందర్ జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, నాయకులు కాసుల వెంకట్, ఎఎస్ జె జిల్లా అధ్యక్షులు ఎంఎ రజాక్, కమిటీ సభ్యులు మసూద్, యూసుఫ్, చైర్మన్ అన్వర్ పాషా, కో ఆప్షన్ సభ్యులు యాకూబ్, 22వ వార్డు యాకూబ్, సాదిక్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు మరియు బిఆర్ఎస్ నాయకులు, టీబీజీకేస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**మహ్మద్ ప్రవక్త భోదనలు ప్రపంచ మానవాళికి అనుసరణీయం : కూనంనేని**

మహ్మద్ ప్రవక్త భోదనలు ప్రపంచ మానవాళికి అనుచరణీయమని, ప్రతి ఒక్కరు మమ్మద్ ప్రవక్త చూపిన శాంతిమార్గంలో పయనించి శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం బోడగుట్ట, రామవరంలోని ఈద్గాల వద్దకు చేరుకొని ముస్లీం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. బోడగుట్ట ఈద్గా వద్ద ముస్లిం సోదరులను ఉద్దేశించి కూనంనేని మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా ముస్లిం కుటుంబాలు ఆచరించే ఫిత్రా, జకార్త్ వంటి నియమాలు పేద వాడి ఆకలిని, శ్రమను గుర్తించే ఏర్పాటు చేసుకున్నవేనని, తన సంపాదనలో కొంతభాగాన్ని పేదల ఆకలితీర్చేందుకు కేటాయించడం మహోన్నతమైందన్నారు. పేద ముస్లీంలు కూడా పండుగను ఆనందంగా జరుపుకునేందుకు తమవంతు సహాయ, సహకారాలు అందించేందుకు ముందుకురావడం హర్షణీయ మన్నారు. కార్యక్రమాలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ముస్లిం మైనార్టీ సంఘాల రాష్ట్ర నాయకులు నయిం ఖురేషి, ముస్లీం పెద్దలు అహ్మద్ జుబేర్ అహ్మద్, ఆబిద్ హుస్సేన్, ఇస్మాయిల్, అమీర్, గాజి సలావుద్దీన్, యాకుబ్ ఖాద్రి, అహ్మద్, ఇర్ఫాన్, సిపిఐ జిల్లా నాయకులు వై.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు : ఏడవల్లి కృష్ణ**

కొత్తగూడెం బోడగుట్ట ఈద్గాలో రంజాన్ సందర్భంగా జరిగిన ప్రార్థనలలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని అల్లా దయ అందరిపై ఉండాలని అందరూ ఆయుఃరారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో పిల్ల పాపలతో చల్లగా వర్ధిల్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వరావు, మైనార్టీ పట్టణ నాయకులు అక్బర్, మైనార్టీ చుంచుపల్లి నాయకులు పక్రోద్దీన్, మైనార్టీ పట్టణ నాయకులు ఫైజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ ర్యాలీ, నిరుద్యోగ సభను విజయవంతం చేయండి
### – సూరంసెట్టి కిషోర్



**మధిర, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ కేశవ భవన్ కార్యాలయం మధిర నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం,మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో ది 24.04.2023. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న నిరుద్యోగ ర్యాలీ మరియు నిరుద్యోగ సభను విజయవంతం చేయాలని, నెల 24 న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఖమ్మం లో జరిగే నిరుద్యోగ సమస్య పై జరిగే కార్యక్రమానికి హాజరవుతున్నారని ఆయన అన్నారు. కావున మధిర పట్టణ, మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి నిరుద్యోగులు, విద్యార్థులు, యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్త, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ రమణా నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,పారుపల్లి విజయ్ కుమార్, సైదల్లిపురం సర్పంచ్ పులిబండ్ల చిట్టిబాబు, మధిర డివిజన్ కమిటీ నాయకులు మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాస్, మైలవరపు చక్రి, రామారావు, బండారు నరసింహారావు, బొల్లెద్దు రాజేందర్, మోదుగు బాబు, వాసిరెడ్డి విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే వీరయ్య

**భద్రాచలం, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : రంజాన్ పర్వదినం సందర్భంగా భద్రాచలం ఏఎంసీ కాలనీ దగ్గర ఉన్న ఈద్గాలో ముస్లిం సోదరులు వేలాదిగా తరలి వెళ్లి ప్రార్థనలు చేయడం జరిగింది. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే పొందెం వీరయ్య ప్రార్థనలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మత పెద్దలు మునాఫ్ షఫీ అజీమ్ అబ్దుల్లా సలీం ,అజీమ్, నవాబ్, సలీం, కరీముల్లా, జిందా ,మస్తాన్ తదితరులు పాల్గొనడం జరిగింది .



# రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్న ముస్లిం సోదరులు

**కొత్తగూడెం/జూలూరుపాడు, ఏప్రిల్ 22 (మనం ప్రతినిధి) :** శుక్రవారం నెలవంక కనిపించడంతొ ముస్లిం సోదరులు శనివారం రంజాన్ (ఈదుల్ ఫితర్)పండుగను ఘనంగా జరుపుకున్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నెల రోజులు ఉపవాసం (రోజా)ఉంటూ, రంజాన్ మాసపు ప్రత్యేక నమాజ్ (తరావి)లో పూర్తి ఖురాన్ ను పఠణం చేస్తూ ప్రత్యేక నమాజును చేశారు. రంజాన్ మాసంలో ముస్లింల పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ అవతరించిందని విశ్వసిస్తారు. మత ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణలు పాటిస్తూ ఈ నెలలో అత్యంత పవిత్రమైన షబేఖదర్ రాత్రి జాగరణ చేస్తారు. రంజాన్ నెలలో ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటల తర్వాత ఉపవాస దీక్షలను విరమించి ఇఫ్తార్ విందులో పాల్గొంన్నారు. శుక్రవారం నెలవంక కనిపించడంతో ఉపవాస దీక్షలను విరమించి శనివారం రంజాన్ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జూలూరుపాడు లోని ఈద్గా వద్ద జూలూరుపాడు, పాపకొల్లు గ్రామాల ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. జామా మజీద్ మౌల్వి సాహెబ్ షేక్ ఆరిఫ్ ఈద్-ఉల్-ఫితర్ యొక్క ప్రత్యేకతను



సోదరులకు వివరించారు. ప్రవక్తలు సూచించిన సన్మార్గంలో నడవాలని తెలిపారు. అనంతరం ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంజాన్ పండుగ ప్రత్యేక నమాజ్ ఈద్గా వద్ద జామా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు షేక్ సిద్ధిఖ్, ఉపాధ్యక్షులు షేక్ జానీ మియా, కమిటీ సభ్యులు బాబు, బాబాజీ,రజాక్ పాషా, యూసఫ్, బాజీ, చాంద్ పాషా, నాగుల్ మీరా, మస్తాన్, సుభాని, నాగుల్ మీరా, అయూబ్, మహబూబ్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# భారత దేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి తెలంగాణా ప్రతీక...

## - రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వరరావు

**ఇల్లందు, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఇల్లందు ఈద్గా ప్రాంగణంలో శనివారం ముస్లిం లు రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలో నమాజ్ చేసుకోవడానికి సర్వం సిద్ధం చేసిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఈదుగా ప్రాంగణంలో భారీ టెంట్లు వేయించి నీడలో నమోదు చేసుకోవడానికి ఏర్పాట్లు చేశారు దీంతోపాటు ఎండలు మెండుగా ఉండడంతో ఆ ప్రాంతానికి చేరుకున్న వారికి మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో



పట్టణ పరిసర ప్రాంతాలలోని ముస్లిం పౌరులు పెద్దలు, తారతమ్మ భేదం లేకుండా అందరూ ఒక్కడికి చేరుకున్న అనంతరం ఏకకాలంలో నమాజ్ నిర్వహించుకున్నారు అనంతరం అదే ప్రాంగణంలో వేచి ఉన్న ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో



పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు సిలివేరి సత్యనారాయణ, 4వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఆజాం, ఇల్లందు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మసూద్ రబ్బ్రీ, ఇల్లందు మండల కోఆప్షన్ సభ్యులు ఘాజి,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఎస్కే పాషా, మురళి, సనా రాజేష్, పర్రె శ్రీనివాస్,ఇల్లందు పట్టణ అధికార ప్రతినిధి ప్రతినిధి కుంట నవాబు, 2

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్,ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ అంకుశవాలి, జిల్లా అధికార ప్రతినిధి పులిగండ్ల మాధవ్, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు.నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి,ఇల్లందు పట్టణ ఇంచార్జ్ సుధీర్ తోత్ల( బబ్లూ),ఇల్లందు

వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, ఇల్లందు మండల ఇంచార్జ్ యల్లమద్ది రవి.ఇల్లందు పట్టణ యూత్ ప్రెసిడెంట్ మెరుగు కార్తీక్, ఇల్లందు పట్టణ యూత్ ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా ఇన్చార్జి గిన్నారపు రాజేష్, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి సత్తాల హరి కృష్ణ, యువజన నాయకులు పాలడుగు రాజశేఖర్ నెమలి నిఖిల్,పాల్గొన్నారు

# ఘనంగా వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ప్రమాణ స్వీకార వేడుకలు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** పాల్వంచ వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు సాయి సదన్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు,పోలిశెట్టి శివకుమార్ పపల్లపోతు సాయి,పెండ్యాల రోజా లక్ష్మి హాజరయ్యారు వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జి మరియు వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ తాటికొండ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో.పాల్వంచ పట్టణ వాసవి క్లబ్ వనిత వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా జూలూరి మల్లేష్, గూడెపు శ్రీనివాస్,జూలూరి మణి,పసుమర్తి నిర్మల,కొత్తగుండ్ల తేజ,ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా దోసపాటి వెంకటేశ్వరరావు చలవాది ప్రకాష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ అనేది ఒక స్వచ్ఛంద సంస్థ అనేకమందిని ఆదుకొనుటకు ఎల్లప్పుడు ముందు ఉంటుంద అన్నారు.మా ఊర్లో వాసవి క్లబ్ ఉంటే బాగుండును అని ఎంతో మంది అనుకుంటార ని అన్నారి.వాసవి క్లబ్ పేరు తెచ్చుకున్నద ని అన్నారు.ఎవరికి ఏ ఆపద ఉన్నా మా దృష్టికి తీసుకువస్తే మా క్లబ్ పరిధిలో ఉన్నంతవరకు సహాయం చేస్తాము అని చెప్పారు ఇప్పటివరకు వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ద్వారా ఎంతో మందికి ఆర్థిక సహాయ సహకారాలు అందించామని అన్నారు.భవిష్యత్తులో



మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు. పేదవారు ఏ ఆపదలో ఉన్న,ఏ పరిస్థితుల్లో ఉన్న ఆదుకొనుటకు వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ లు ముందుంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రీజియన్ సెక్రటరీస్ దారా మల్లికార్జునరావు,ధారా నరసింహారావు, కొత్తగూడెం మహిళా వాసవి క్లబ్ బాధ్యులు శ్రీలక్ష్మి,శైలజ,భార్గవి మరియు ములకలపల్లి వాసవి క్లబ్ అధ్యక్షులు బిక్కుమల్ల సుధాకర్, చలవాది రాజ్యలక్ష్మి,స్వప్న,నాగ,సౌజన్య,హరీష, దీప్తి,పాల్వంచ జోన్ చైర్మన్ రేపాక పద్మజ, ధనలక్ష్మి చవ్వ సంతోష్, కొత్తగుండ్ల కుటుంబరావు,కొప్పరపు వీరబాబు,వాలే రాజేష్,అపోలో ప్రకాష్,ఉప్పల వెంకటేశ్వర్లు, మణుగూరు డిప్యూటీ గవర్నర్ రమేష్, వంకధార ఇందిరా,అనిత,బిందు,నరసింహ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలిచిన మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్

**దమ్మపేట, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** దమ్మపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం రంగు వారి గూడెం గ్రామ శివారులో గత నాలుగు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో రెండేళ్లు పూర్తిగా కాలిపోవడం నిరాశ్రయులుగా మారిన కుటుంబాలకు విషయం తెలుసుకున్న మాజీ



ఆత్మ కమిటీ చైర్మన్ కె.వి సత్యనారాయణ రెండు కుటుంబాలకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిదగ్గర ఎవరూ లేనప్పుడు ఇల్లు కాలిపోవడంతో పూర్తిగా సామాన్లు కాలిపోవడం చాలా బాధాకరమని ఏ ఒక్క సామాను బయటికి తీసుకొచ్చే పరిస్థితిలో లేనందున పూర్తిగా కాలిపోయాయని ఇది చాలా దారుణం అని ఆయన అన్నారు అలాగే కుటుంబ సభ్యులను బాధపడవద్దని ఓదార్చటం జరిగింది ఈ కార్యక్రమంలో ఆళ్ల జంగం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

# రాజరాజ నరేంద్ర స్వామి దేవాలయ వార్షికోత్సవ సందర్భంగా అన్నదానం

**మధిర, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** మున్సిపాలిటీలోని మడుపల్లి లోని రాజ రాజ నరేంద్ర స్వామి దేవాలయం లో గుడి పునరనిర్మాణ ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా రాజశ్యామల యాగం ప్రారంభమైనవి. యాగము లో రెండు తెలుగు రాష్ట్రము ల నుండీ 30మంది



పైగా యాగ నిర్వహణ చేయుటకు వేద పండితులు పాల్గొని 50మంది దంపతుల తో యాగం 22/04/23 నుండి 26/ 4/23 వరకు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా శీలం విద్యాలతా వెంకట రెడ్డి దంపతులు యాగంలో పాల్గొని వారి కుమారుడు శీలం భరత్ రెడ్డి,కోడలు సౌజన్య దంపతుల 7వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా దేవాలయం లో అన్నప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో 6 వ వార్డు కౌన్సిలర్ తొగరు వరలక్ష్మి ఓంకార్, శివాలయం చైర్మన్ బజ్జీల శీను దంపతులు, శీలం లింగారెడ్డి,చింతల వెంకటేశ్వర్లు శీలంవీర వెంకటరెడ్డి దంపతులు, శీలం నారాయణ రెడ్డి,ఎదురు గోపిరెడ్డి దంపతులు, బోనకల్ నుంచి 15 మంది దంపతులు, కౌన్సిలర్ రజని దంపతుల ఆధ్వర్యంలో పాల్గొన్నారు.ఆలయ ప్రధాన అర్చకులు దాములూరి సతీష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# నిరుద్యోగ ర్యాలీ, నిరుద్యోగ సభను విజయవంతం చేయండి

**మధిర, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ది 24.04.2023. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న నిరుద్యోగ ర్యాలీ మరియు నిరుద్యోగ సభను విజయవంతం చేయాలని, నెల 24 న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఖమ్మం లో జరిగే నిరుద్యోగ సమస్య పై జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఆయన అన్నారు.కావున మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి నిరుద్యోగులు, విద్యార్థులు,యువకులు మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరనైనది..
ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాప రెడ్డి,ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, పిఎసిఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు,కంచర్ల వెంకట నరసయ్య,యన్నం పిచ్చిరెడ్డి,షేక్ జానిభాషా,దేవరకొండ శ్రీను,భానావత్ శ్రీను,సర్పంచ్ ఎర్రు వెంకట రావ్,మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు,షేక్ ఇస్మాయిల్,మల్లెల లక్ష్మణరావు,పిల్లి బోస్ బాబు,గుడేటి బాబు,సూరంశెట్టి రాజేష్, సగ్గుర్తి వెంకట నారాయణ, నందిగం ప్రభాకర్,బొగ్గుల చిట్టి రెడ్డి,దేవరకొండ అనీల్ కుమార్,దేవరకొండ ఏడుకొండలు, టి మేరీ చెన్నయ్య,దేవరకొండ వెంకటరత్నం,గుడేటి మోహన్ రావు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల నిరసన దీక్షకు కదిలి రండి

## – నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు

**మణుగూరు, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ పినపాక నియోజకవర్గం ఉపాధ్యక్షులు కొర్సా ఆనంద్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గం కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 24 వ తారీకు ఖమ్మం జిల్లా కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన దీక్షలో పాల్గొనుటకు నిరుద్యోగ యువకులు తరలిరావాలని దీక్షను విజయవంతం చేయాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంతరెడ్డి, సి ఎల్ పి నాయకులు భట్టి విక్రమార్క, ఏఐసీసీ మెంబెర్,భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పోదెం వీరయ్య పాల్గొంటున్న దీక్ష ను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు దేశంలో అధికారంలో రావడానికి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్రంలో కెసిఆర్ మన ప్రాంతం వాడు పరిపాలిస్తే తెలంగాణ యువతకు ఉద్యోగాలు వస్తాయని టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని వాగ్దానం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను మోసం చేశారని వారి మోసాలను తిప్పి కొట్టడానికి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలలో యువత పాల్గొని ఈ రెండు ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉద్యోగ నియామక పరీక్షలు నిర్వహించటం



చేతకానితనము వలనే పేపర్ లీకేజై యువత కష్టపడి చదివిన చదువు వృధా అవుతుందని ఆవేదనతో ఆత్మహత్యలకు పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ఉద్యోగ నియామకాలు పూర్తి చేయలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వాలను రద్దు చేసుకోవాలని విమర్శించారు లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి ఈ రెండు ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు నియోజకవర్గం నుంచి వేలాది నిరుద్యోగ యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి మణుగూరు మండల యువజన నాయకులు సోలం శివ కలబోయిన మల్లేష్ కలబోయిన నాగరాజు లాలు గుండాల శివ తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ముస్లింల పవిత్ర పండుగ రంజాన్ సందర్భంగా పాల్వంచ ఇందిరా కాలనీ ఈద్గా వద్ద టిపిసిసి జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ముస్లీం సోదరులను కలిసి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఎడవల్లి



కృష్ణ మాట్లాడుతూ నెల రోజుల కటినమైన ఉపవాసాలు చేసి రంజాన్ పండుగను జరుపుకుంటారని అన్నారు.ముస్లీంలకు ఎంతో పవిత్రమైనది పండగ అని,ముస్లిములు తమ మధ్య ఉన్న విభేదాలు,వివాదాలు మరచిపోవడానికి,ఆ ఏడాదిలో ఏర్పడ్డ కక్షలూ కార్పణ్యాలు మరిచిపోయి ఒకరినొకరు క్షమించుకోవడానికి ఈద్–ఉల్–ఫితర్ను ఒక అవకాశంగా తీసుకోవాలని సంప్రదాయం ప్రోత్సహిస్తోందని,ఈద్ ప్రార్థనలు చేయడానికి ముందు పేదలకు ధనసహాయం చేయడం ఈద్–ఉల్–ఫితర్ నాడు తప్పనిసరిగా చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, మైనిరిటీ పట్టణ అధ్యక్షులు చాంద్ పాషా, పైడిపల్లి మనోహర రావు,నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఎస్.కె షఫీ,చంద్రగిరి సత్యనారాయణ తదతరులు పాల్గొన్నారు.

# అన్ని మతాల వారికి అల్లా ఆశీస్సులు ఉండాలి

## – డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** అన్ని మతాల సారాంశం పరోపకారం అనీ,అల్లా ఆశీస్సులు అందరికీ ఉండాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.రంజాన్ సందర్భంగా శనివారం పాల్వంచ ఇందిరా కాలనీలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలుసుకుని



రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ,ముస్లిం,క్రిస్టియన్ లు అందరూ భాయి భాయి అని,అందరూ సోదరభావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్,వర్కింగ్ అధ్యక్షులు ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, నాయకులు మదార్,సైదులు,సందు ప్రభాకర్,కొత్తపల్లి సోమయ్య,నారకట్ల రాజశేఖర్,కుమ్మరి కుంట్ల నాగ,బాయమ్మ, రావూరి నాగేశ్వరరావు,తెలంగాణ నగర్ గిరి తదితరులు పాల్గొన్నారు.

# భూమి, భుక్తి, విముక్తికి పోరాటమే మార్గం

## – సిపిఐ(ఎంఎల్) ఆవిర్భావ కార్యక్రమంలో యాకన్న

**ఇల్లందు, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ఇల్లందు మండలం సువర్ణ పురం గ్రామంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ 127 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కోడం వీరస్వామి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ లచ్చగూడెం గ్రామ కార్యదర్శి ఆవుల చంద్రం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రీజనల్ కమిటీ సభ్యులు యాకన్న పాల్గొని మాట్లాడుతూ, పాలక ప్రభుత్వాలు ప్రజల సమస్యలను విస్మరించాయని కేవలం కార్పొరేట్ సంస్థలు,బడా బూర్జువా సంస్థల ప్రయోజనాలకు ఉపయోగార్థం పూనుకుంటున్నాయని,ప్రజల సమస్యల పరిష్కారానికి, దోపిడి వ్యవస్థ సమూలంగా నిర్మూలించబడాలీ అంటే విప్లవ పోరాట మార్గమే సరైన మార్గమని ఎంఎల్ న్యూడెమోక్రసీ రీజినల్ కమిటీ సభ్యులు యాకన్న ప్రజలకు పిలుపునిచ్చారు మార్క్సిస్టు మహోపాధ్యాయులు సోషలిస్టు రాజ్యాన్ని సాధించిన కామ్రేడ్ లెనిన్ జయంతి ఈ రోజె నని, అలాగే 1969 ఏప్రిల్ 22న భారతదేశంలో సిపిఐ(ఎంఎల్) ఆవిర్భవించిన రోజు అని పేర్కొన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక పాలన కొనసాగిస్తున్నారని, మోడీ అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి అడవులను కార్పొరేట్



సంస్థలకు అప్పగించి, ఆదివాసీలను అడవుల నుండి తరిమివేసి వనరులను దోచి పెట్టేందుకు సిద్ధమయ్యారని నిందించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం పోడు భూములకు పట్టాలిస్తానని నమ్మిస్తు హరితహారం పేరుతో పేదలు సాగుచేసుకుంటున్న భూములను ఆక్రమించారని విమర్శించారు. భూమి భుక్తి, విముక్తి కావాలంటే దేశంలో దోపిడి వ్యవస్థను కూకటి వేళ్లతో నిర్మూలించాలని అందుకు ప్రతి ఘటన పోరాట మార్గం ఒక్కటే సరైన మార్గమని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు బొగ్గారపు వెంకన్న,నాయకులు అజ్మీర రమణయ్య, కమటం మాధవ్, కమటం వెంకన్న, ముక్తి వెంకన్న,కొడెం వెంకటక్క తదితరులు పాల్గొన్నారు.

# సిద్దులు మాస్టర్‌ను సన్మానించిన ఏఎస్పీ

**భద్రాచలం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** శ్రీ అభయాంజనేయస్వామి పార్క్ నందు ప్రముఖ విధ్యావేత్త సిద్దులు మాష్టారు ని తెలంగాణ రాష్ట్ర సైనిక్ బోర్డ్ డైరెక్టర్ గా ఎంపికైన సందర్భంగా గ్రీన్ భద్రాద్రి వారి



సభ్యుల సమక్షంలో భద్రాచలం ఎ.యస్. పి. పారితోష్ పంకజ్ దుస్సలువాతో సన్మానించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అడుసుమిల్లి జగదీష్ , సిద్దులు మాష్టర్ ,పాకాల దుర్గాప్రపాద్ , గ్రీన్ భద్రాద్రి అధ్యక్షు కామిశెట్టి కృష్ణార్జునరావు, కార్యదర్శి చారుగుళ్ళ వెంకట నాగభూషణం, కోశాధికారి శ్రీరంగం సంపత్, ఫౌండర్ బొలిశెట్టి రంగారావు, జి. శివశంకర్ రావు , పల్లింటి దేశప్ప ,బోణాల నాగసూర్యనారాయణ , కట్టా నాగేంద్ర బాబు, భీమవరపు వెంకటరెడ్డి, గోదావరి బోర్వెల్ రంగారెడ్డి, ఉమాశంకర్ నాయుడు, కుంచాల రాజారాం, లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీనివాస రాజు , చల్లగుళ్ళ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రేపటి తరాన్ని నడిపించే సాహిత్యం అవశ్యం

## కన్నెగంటి 'చిటికెలు' పుస్తకావిష్కరణ సభలో వక్తలు

**ఖమ్మం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** ఉపాధ్యాయుడు తన వృత్తిని బహుముఖంగా నిర్వర్తిస్తే విద్యార్థుల్లో నిబడీకృతమైన అద్భుత ప్రతిభ వెలికి తీయవచ్చని దానికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలబడ్డ వారు కన్నెగంటి.వెంకటయ్య అని ప్రముఖ విద్యావేత్త పిల్లలమర్రి శ్రీనివాసరావు అన్నారు. న్యూవిజన్ కళాశాలలో జాషువ సాహిత్య వేదిక ఆధ్వర్యాన ప్రముఖ కవి మువ్వా శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ పిల్లలమర్రి శ్రీనివాసరావు కన్నెగంటి.వెంకటయ్య రచించిన 'చిటికెలు' బాలల గేయం పుస్తకావిష్కరణ చేశారు. మువ్వా శ్రీనివాస రావు మాట్లాడుతూ గాయకుడిగా ప్రస్థానం ప్రారంభించి తాను ముందుండి తన విద్యార్థుల చేత గొప్ప బాల సాహిత్యాన్ని సృష్టిస్తూ,స్వయంగా గజల్ ప్రక్రియలో తన ముద్ర వేస్తున్న కన్నెగంటి.వెంకటయ్య మరింత సాహిత్య సృజన చేయాలని ఆకాంక్షించారు.. ప్రముఖ గాయకుడు మేడగాని.శేషగిరి పుస్తకాన్ని సమీక్షిస్తూ తెలంగాణ నలుమూలలా గాయకులుగా ఒకే ఆత్మగా ప్రయాణం చేశామని మిత్రుడు వెంకటయ్య అనేక సందర్భాల్లో



రచించిన ఈ గేయాలు ఇప్పటికే బహుళ జనాదరణ పొందిన వాటిని ఈ రోజు పుస్తకంగా తేవటం గొప్ప విషయమన్నారు..అనంతరం పుస్తక రచయిత అక్షరానికి ఇంత గౌరవం కల్పించిన జాషువ సాహిత్య వేదికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథులు వురిమళ్ళ.సునంద, నామా.పురుషోత్తం, నారపోగు.సుధాకర్, పగిడిపల్లి.వెంకటేశ్వర్లు అట్లూరి.వెంకటరమణ.,దేవేంద్ర,కపిల రాంకుమార్ పాల్గొనగా కార్యక్రమానికి.కోంఢ్రు.బ్రహ్మం స్వాగతం పలుకగా కొమ్మవరపు.కృష్ణయ్య వందన సమర్పణ చేశారు..

# రంజాన్ వేడుకల్లో ఎస్ఐ సురేష్

**తల్లాడ, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** తల్లాడ మండల కోఆప్షన్ సభ్యులు షేక్. ఈసూబ్, రిపోర్టర్ మేహరాజ్ గృహంలో శనివారం జరిగిన రంజాన్ వేడుకల్లో తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పి. సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ



సభ్యులందరికీ ఆయన రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఆయనతోపాటు జర్నలిస్టులు హాజరై వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏ ఎస్ ఐ సాంబశివరావు, తల్లాడ జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, గొడ్ల బాబురావు, ప్రశాంత్ చెర్రీ, గింజుపల్లి వేణు, ప్రసాద్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్యకు నివాళులర్పించిన తమ్మినేని, ఎమ్మెల్సీ తాతా మధు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన తాత ఆదిత్య 25 సంవత్సరాలు హైదరాబాదులో ఉద్యోగం చేస్తూ అకస్మాత్తుగా మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు తమ్మినేని వీరభద్రం ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీనివాస్ సిపిఎంఎల్ ప్రజాపంద మండల కార్యదర్శి కోమ్మ కోమటి నాగేశ్వరరావు పాల్గొని తాత ఆదిత్య భౌతికయానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో న్యాయవాది టి వెంకటేశ్వర్లు పి వై ఎల్ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికిపల్లి మధు గోకినపల్లి బోస్ సిపిఎం మండల నాయకులు పద్మనాభల సుధాకర్ సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పప్పులు ఉపేందర్ నాగటి సురేష్ పప్పుల ప్రసాద్ మద్దినేని వెంకటేశ్వర్లు తిరుమలాయపాలెం సొసైటీ డైరెక్టర్ చల్లా వెంకటేశ్వర్లు తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పరికిపల్లి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రంజాన్ వేడుకలు

### – వేడుకల్లో పాల్గొన్న కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసిన ముస్లింలు దీక్షలు విరమించి కొత్త వస్త్రాలు ధరించి ఉదయం నుంచి మసీదులు, దర్గాల్లో రంజాన్ పర్వదినాన్ని అత్యంత వేడుకగా జరుపుకున్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి, తిరుమలయపాలెం, కొక్కిరేణి, పిండిప్రోలు, దమ్మాయిగూడెం, గోపాయిగూడెం, జింకల గూడెం , పాతర్లపాడు, సుబ్లేడ్, మేడిదపల్లి , బీరోలు, పైనంపల్లి, సోలిపురం,గ్రామాలలో రంజాన్ వేడుకలను అత్యంత పవిత్రంగా జరుపుకున్నారు.ఆయా గ్రామాల మసీదులలో రంజాన్ వేళ ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. గ్రామాలలో ఉన్న ముస్లిం యువకులు, పెద్దలు ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ చావా శివరామకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల రవికుమార్ సిరి గద్దె ఉపేందర్ సయ్యద్ ఇమామ్ డాన్ సలీం గ్రేటర్ ఇన్ హైదరాబాద్ సయ్యద్ ఇమామ్ గారు సైరా పాల్గొన్నారు.

## కార్మికుల కనీస వేతనాలకై ఉద్యమించండి

### – ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామయ్య



**ఖమ్మం, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : స్థానిక రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం కంకణాల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం జరిగింది . ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అనేకమంది కార్మికుల రక్తతర్పణ ద్వారా కార్మికుల హక్కుల సాధించుకున్న రోజు మేడే కార్మికుల కనీస వేతనాలను అమలు చేయాలని కార్మికులకు పనిగంటలను కుదించడానికి వ్యతిరేకిస్తూ కార్మిక వర్గం ఉద్యమించాలని కార్యవర్గానికి వారు పిలుపునివ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు వెంటనే నిలిపివేయాలని కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని లేనిపక్షంలో మేడే కార్మికుల స్ఫూర్తితో కార్మికుల విశాలమైన ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునించడం జరిగింది. ఖమ్మం నగరంలో 20 సెంటర్లు మేడే జెండాలు ఎగరవేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ సమావేశంలో ఐఎఫ్టియు ఖమ్మం ఏరియా కార్యదర్శి కొయ్యల శ్రీనివాసు నాయకులు బొమ్మకంటి రమేష్ పార్థ తదితరులు పాల్గొన్నారు.

## తేజవత్ వెంకన్నకు కాంగ్రెస్ నివాళి

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : తిరుమలయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తెజవత్ వెంకన్న మృతి చెందగా అతని దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా వెంకన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన తిరుమలా యపాలెం మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ గారు ఎంపీటీసీ పాపా నాయక్ గారు ఈ కార్యక్రమంలో జల్లేపల్లీ గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంకన్న ఉపేందర్ ఎన్ యస్ యు ఐ ఖమ్మం జిల్లా ఉపధ్యక్షుడు జి.మోహన్ యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## పార్లమెంటరీ పంథాను తిరస్కరించి విప్లవోద్యమ నిర్మాణం చేపట్టిన దినం

### – పోటు, రాయల, గుమ్మడి, కెచ్చెల, చంద్ర. జడ సీతారామయ్య.



**ఇల్లందు, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : ఇల్లందు పట్టణ పరిధిలోని కామ్రేడ్ఎల్లన్న విజ్ఞాన భవన్లో సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం కామ్రేడ్ లెనిన్ 153 జయంతిని, సిపిఐ (ఎంఎల్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ బుర్ర వెంకన్న అధ్యక్షతన సిపిఐ( ఎంఎల్) ప్రజాపందా జెండాను పార్టీ రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ఆవిష్కరించారు. అనంతరం నాయిని రాజు, మాచర్ల సత్యం, మధుసూదన్ రెడ్డి ల అధ్యక్షతన జరిగిన సదస్సులో సిపిఐ( ఎంఎల్) ప్రజాపందా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాయల చంద్రశేఖర్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, ముద్దా భిక్షం లు మాట్లాడుతూ ఈ పెట్టుబడిదారి దేశంలో కార్మికులు, కర్షకులు, అశేష ప్రజానీకాన్ని సంఘటిత పరిచి విప్లవోద్యమ నిర్మాణం కై కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే రాజ్యాధికారాన్ని ప్రజల పరం చేసుకోవాలంటే బల ప్రయోగం ద్వారా మాత్రమే వస్తుందనివారుపిలుపునిచ్చారు. ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె సీతారామయ్య అన్నారు.ి సిపిఐ(ఎంఎల్)54వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇల్లందు లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సత్యనారాయణపురంలో పార్టీ జెండాను సీనియర్ నాయకులు పికె వెంకయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలోఐ పార్టీ జిల్లా నాయకులు గండి యాదన్న, జాటోత్ కృష్ణ, ఈసం శంకర్,




వాంకుడోత్ అజయ్, పార్టీ ఇల్లందు మండల కార్యదర్శి పూనెం కుమార్, గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, టేకులపల్లి మండల కార్యదర్శి డివిబి చారి, సుజాతనగర్, జూలూరుపాడుల సంయుక్త మండల కార్యదర్శి బానోత్ ధర్మ, పార్టీ డివిజన్ నాయకులు ఆవుల కిరణ్, శ్రీరామ్ కోటయ్య, అజ్మీర బిచ్చా, సూర్ణబాకారామ్మూర్తి, బుర్ర రాఘవులు, పార్టీ నాయకులు కోర్స కోటయ్య, తెల్లం రాజు, పూనెం మంగయ్య, బొర్రా వెంకన్న, జీ వెంకటేశ్వర్లు, వజ్జ వీరభద్రం, నునావత్ తులిషా, ఇస్లావత్ కోటేష్, వాంకుడోత్ శంకర్, కాంపాటి ప్రసాద్, కోరం ముత్తక్క, భూక్య పాషా మోడెం రాంబాబు, జూకంటి అనంత చారి( గాంధీ), బండి నారాయణ , వెలుగు శాంతారావు, మలిపెద్ది జాన్ బాబు,వీరభద్రం, కృష్ణ, బాబురావు, నర్సయ్య . ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు రామ్ సింగ్, నాయకులు పీకే వెంకయ్య,మంద లక్ష్మీనారాయణ,కొండపల్లి శ్రీనివాస్, బిఎన్ కాంతారావు,మండల వీరయ్య, మహేందర్, జనార్ధన్, సాయి, ఉపేందర్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో ప్రారంభమైన కొనుగోళ్లు



**కల్లూరు, ఏప్రిల్ 22 (మనం న్యూస్)**: మండల పరిధిలోని పుల్లయ్య బంజర శివాలయం, బత్తులపల్లి, లక్ష్మీపురం, కొర్లగూడెం గ్రామాలలో గత 20 రోజులుగా ప్రారంభించి కొనుగోలు నిలిచిపోవడంతో ఎమ్మెల్యే వెంకటవీరయ్య, కలెక్టర్ గౌతమ్ ,ఆదేశాలతో జేసీ మధుసూదన్ శనివారం దగ్గర ఉండి లారీ లోడింగ్ చేపిస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం నుంచి మండలంలో 24 కొనుగోలు కేంద్రాలు, జిల్లాలో 234 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతులు వద్ద ఉన్న ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏ గ్రేడ్ 2060, బి గ్రేడ్ 2040, ప్రభుత్వ ధర కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులు దళారులు పాలు కాకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మాత్రమే అమ్ముకోవాలని వివరించారు. ఈ మేరకు కల్లూరు లో ఉండి జూమ్ మీటింగ్ లో సమీక్ష సమావేశం అధికారులతో చేశారు. జూన్ రెండవ వారం వరకు రైతులు కొనుగోలు కేంద్రాలలో దాన్యమును ప్రభుత్వ ధరకు అమ్ముకోవాలని వివరించారు. డీసీఎంఎస్, సొసైటీలు, ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ బాబ్జి ప్రసాద్, మార్కెటింగ్ అధికారి దర్గయ్య, ఏపీఎం వెంకట రామారావు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెద్ద బోయిన మల్లేశ్వర రావు, పెద్ద బోయిన నారాయణరావు, కాగిత శ్రీనివాసరావు, నరసింహారావు, రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులారా.. 24న కదలి రండి...: రామ్మూర్తినాయక్



**కారేపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని గొంతెత్తి తెలంగాణ ప్రజాసమాజానికి తెలియచేయడానికి ఈ నెల 24వతేదీన ఖమ్మంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క నిరుద్యోగ యువత కదలిరావాలని వైరా నియోజకవర్గ నాయకులు ధారావత్ రాంమూర్తి నాయక్, టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల పిలుపునిచ్చారు. శనివారం కారేపల్లిలో విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్నో ఆశలతో ఉద్యోగాలు పోందాలనే లక్ష్యంతో ఉద్యోగ రాత పరీక్షలకు సిద్ధమౌతున్న యువతకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధ పాలన వలన పేపర్ లీకేజి శరాఘాతంలా మారిందన్నారు. వరుస లీకేజిలు చూస్తుంటే ప్రభుత్వమే కావాలని అనర్హులను అందలం ఎక్కించడానికే చేస్తున్నాయా అనే అనుమానం వస్తుందన్నారు. ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి కనిపిస్తుందన్నారు. నిరుద్యోగుల మానసికవేదనను తన గొంతుతో వినిపించేందుకు కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన నిరసన దీక్షకు భారీగా వైరా నియోజకవర్గం, సింగరేణి మండలం నుండి కదలి రావాలన్నారు. రేణుకా చౌదరి నేతృత్వంలో భారీగా జనసమీకరణకు సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు పోలగాని శ్రీనివాస్‌రావు, టిపి సిసి సభ్యులు ధారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, ఈసాల చాయాదేవి, ఈసాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి అజ్మీరా నారాయణ, బాలరాజు, పాల్తియా శివాజి, భూక్యా రాములు, తేజావత్ బాబు, పిల్లల మర్రి కోటేశ్వరావు, పిల్లల మర్రి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పర్యటించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ కోట రాంబాబు

**మధిర, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** మునిసిపాలిటీ పరిధిలో జిలుగుమాడు గ్రామంలో చాట్ల రత్నాకర్, అనూష దంపతుల కుమార్తె నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహూకరించారు. అనంతరం కృష్ణాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కత్తి ప్రకాష్ ఇటీవలే అకాల మరణించగా వారి దశధిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామంలో తేజావత్ బాలకృష్ణ నాయక్ తండ్రి అనారోగ్యంతో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ముదిగొండ మండలం అమ్మపేట గ్రామంలో పాస్టర్ జాన్ సుధాకర్ కుమారుడు రంజిత్ రోడ్ ప్రమాదంలో అకాల మరణం పొందగా వారి మృతదేహానికి నివాళులు అర్పించారు. ప్రమాదానికి గల వివరాలు అడిగి తెలుసుకొని కుటుంబాన్ని ఓదార్చి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు రాంబాబు వెంట పాల్గొన్నారు.

# బుర్ర వీరయ్యకు నివాళులర్పించిన మాజీ ఎంపీపీ అశోక్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మరియు మాజీ వార్డ్ మెంబెర్ బుర్ర వీరయ్య ( చిన్ని ) దశ దిన కర్మకు హాజరై వీరయ్య చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించిన తిరుమలాయపాలెం ఎంపీటీసీ గోళ్ళ రేణుక లింగయ్య , మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, జిమ్మి జైపాల్ , కొమ్ము భాస్కర్ , గోకినపల్లి శ్రీనివాస్, తాటికొండ కిరణ్ , ఉండేటి ప్రకాష్ , బుర్ర కృష్ణ , గోళ్ళ వీరాస్వామి , మండల బిక్షం , బసనబోయిన మధు , వల్లపు నాగయ్య , వల్లపు గోపి , వార నాగరాజు , పర్వత నాగయ్య , చిర్ర నాగరాజు , పుల్లారావు ఆర్ఎంపీ, చీమ ఉపేందర్ , చీమ బూపాల్ , కొలిచలం వెంకటేశ్వర్లు , దొడ్ల మాలుసూరు , వల్లపు కోటేశ్వరరావు ,దోమల రమేష్ ,ఉండేటి గురవయ్య కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో నివాళులు అర్పించటం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

## – ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొన్న ముస్లింలు

**కరకగూడెం, ఏప్రిల్ 22 (మనం న్యూస్):** పరస్పర శాంతి సహనానికి,పవిత్రతకు క్రమశిక్షణకు ప్రతీకగా ముస్లిం ప్రజానీకం నిర్వహించుకునే రంజాన్ పర్వదినాన్ని శనివారం మండలంలో ఘనంగా జరుపు కున్నారు. శుక్రవారం నెలవంక కన్పించడంతో గత 30 రోజుల కఠినమైన ఉపవాసలతో నిరంతరం దైవ చింతనలో గడిపిన ముస్లింలు



రంజాన్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో చేసుకున్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు మండలంలోని పద్మాపురం, అనంతారం,కరకగూడెంలో గల మస్జీద్ లల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ సంతోషంగా పండగ వేడుకలలో పాల్గొన్నారు.అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవాలు

**కారేపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్)** :కారేపల్లిలోని సాయిబాబ ఆలయం వార్షికోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ వార్షికోత్సవాలలో శనివారం ఆలయంలో మామిడి తోరణాలు అలంకరించి, గ్రామంలోని



వెంకటేశ్వరస్వామి, ఆంజనేయ స్వామి, ముత్యాలమ్మ తల్లి, శివాలయం, పెద్దమ్మతల్లి, బోడ్రాయి వద్ద మామిడి తొరణాలు కట్టారు. సాయిబాబా ఆలయంలొ పుణ్యహావాచనము, గణపతిపూజా, రక్షాబంధనము, అంకురార్పణ, పంచగవ్యప్రాసన, అఖండ దీపస్థాపన, వాస్తు క్షేత్ర పాలక నవగ్రహచతుషష్టిమయోగిని, స్వతోభద్రమండప ఆరాధాన, అగ్నిప్రతిష్ట, ఆవామిత మండపహోమాలు, నీరజన మంత్రపుష్పములు, చతుర్వేదస్వస్థి కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలొ ఆలయ పూజారి నాగసాయిశర్మ, సాయిబాబ భక్తమండలి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

## – కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలి
## – టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు



**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలం బోదులబండ లో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పర్యటించారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం మండల ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు షేక్ ఖాజా వారి ఇంటి వద్ద ఇచ్చిన విందు ఆరగించారు. ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదల కష్టాలు తీరుతాయన్నారు.అకాల వర్షం తో తడిచిన, ధాన్యం ,మొక్కజొన్న పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.కేసీఆర్ ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు మూడువేల నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదని విమర్శించారు.పేపర్ లీకేజీ ఘటన లో కేసీఆర్ కుటుంబ సభ్యులకు సంబంధం ఉందని ఆయన ఆరోపించారు. కోచింగ్ సెంటర్ లలో లక్షల రూపాయల తో కోచింగ్ తీసుకున్న నిరుద్యోగులకు పేపర్ లీకైన కారణంగా నష్టపరిహారం మూడు లక్షల రూపాయల చెల్లించాలని రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ నెల 24 న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఖమ్మం లో జరిగే నిరుద్యోగ సమస్య పై జరిగే కార్యక్రమానికి హాజరవుతున్నారని ఆయన అన్నారు.పొన్నెకల్ నుంచి భారీ బైక్ ర్యాలీతో రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలకాలన్నారు. ప్రతి మండలం నుంచి రెండు వేల మంది కార్యకర్తలు రేవంత్ రెడ్డి కార్యక్రమనికి హాజరుకావాలన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యస్.సి సెల్ అధ్యక్షులు బొడ్డ బోందయ్య, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపూడి నవీన్,జెర్రిపోతుల సత్యనారాయణ,బోదులబండ యంపిటిసి కట్టెకోల సుధాకర్, కట్టెకోల నాగేశ్వరరావు,గోపి ఉపేందర్, జిల్లేపల్లి నాగేశ్వరరావు,గుడిబోయిన వెంకటేశ్వర్లు, నూరేపల్లి రవి, నాగార్జున,మక్తాల రామక్రిష్ణ, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,యాతాకుల శ్రీనాధ్, కుక్కల నరేష్, క్రిష్ణ, పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిరసన విజయవంతం చేయండి

**కారేపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 24న ఖమ్మంలొ జరగబోయే నిరుద్యోగ నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ ఒక ప్రకటనతొ తెలిపారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజిపై ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల అనుసరిస్తున్న విధానాలను ప్రజాస్వామ్యం దిశగా నిరసన తెలిపేందుకు ఈ కార్యక్రమం చేట్టారని, మండలం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు, నిరుద్యోగులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కందాళ

**నేలకొండపల్లి, ఏప్రిల్ 22(మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలం రాజేశ్వపురం గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పాలేరు శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ మధుసూదన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య, డిసిఎంఎస్ నాగుబండి శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, రాజేశ్వరపురం గ్రామశాఖ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మండలంలో రంజాన్ వేడుకలు

**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** మండలంలొ ఘనంగా శనివారం రంజాన్ వేడుకలు జరిగాయి. కారేపల్లిలొ ఈద్గా వద్ద ఉదయాన్నే ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్ ఈద్గా వద్దకు వెళ్ళి ముస్లింలకు పండుగ శుబాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా ఉమాశంకర్ మాట్లాడుతూ అన్ని మతాలను బిఆర్ఎస్ ప్రభుత్వం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. పవిత్ర మాసంగా పిలుచుకునే రంజాన్ ఉపవాస దీక్షల అనంతరం భక్తిశ్రద్దలతొ పండుగ జరుపుకుంటారని ఇది ప్రత్యేకమైన రోజుగా అభివర్ణించారు.

**– రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఐ, ఎస్సై**

మండల పరిధిలొని గాజులతండాలొ బిఆర్‌వేస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే గౌస్‌పాషా ఆధ్వర్యంలొ రంజాన్ వేడుకలు ఘనంగా జరిగాయి. కారేపల్లి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై పుష్పాల రామారావు వేడుకలలొ పాల్గొని ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఏదైనా సమాజ సేవ, శాంతి కొరుకుంటాయని అవిధంగానే పండుగల వేడుకలు ఉండాలని ఈసందర్బంగా వారు తెలిపారు.



# మృతుల కుటుంబాలకు కందాళ విజయమ్మ ఆర్థిక సాయం అందజేత

**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలో శుక్రువారం, శనివారం పర్యటించి, వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందిన 40 కుటుంబాలను కందాళ విజయమ్మ పరామర్శించి 10,000/- రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందించారు. నేలకొండపల్లి మండలం ముటాపురం పెద్దినేనీ సక్కుబాయమ్మ చేన్నారం ,షేక్ చిన్న సైదులు, మెగలా భీ ,సుర్ధేపల్లి ద్వారకపల్లి గోవింద రెడ్డి,సట్టు వీరయ్య,కట్టకూరి రామయ్య ,పైనంపల్లి సయ్యద్ యాకుబ్ భీ ,నేలకొండపల్లి చాపల వెంకటేశ్వర్లు, కొండూరి సైదులు,కొప్పు తులసి,మేడ ముత్తమ్మ,మంద గురుస్వామి, అనాసాగరం పాలవాయి రమేష్ ,గువ్వలగూడెం జిల్లపల్లి వీరయ్య, ఆరేగూడెం వడ్డే తిరపయ్య ,కొరట్లగూడెం బచ్చలకూరి ఉపేందర్,చిట్టెంశెట్టి నవ్య కుటుంబాలను పరామర్శించి,ఓదార్చి,మనో ధైర్యాన్ని కల్పించారు.

# గ్రానైట్ క్వారీలో లాలు మృతదేహం లభ్యం

**నేలకొండపల్లి, ఏప్రిల్ 22 (మనం న్యూస్) :**ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం గోకినపల్లి గ్రామం సంబంధించిన ఎస్.కె. లాలు తండ్రి జానీమియా గ్రానైట్ క్వారీ కి సంబంధించి గురువారం 20వ తారీకున గువ్వలగూడెం పక్కనే ఉన్న నీటి గుంటలో పడి మరణించడం జరిగింది. మృతదేహాన్ని గ్రామస్తుల సహాయంతో బయటకు తీయటానికి మూడు రోజులుగా ఎండ సైతం లెక్కచేయకుండా చాలా కష్టపడ్డారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలకొండపల్లి గువ్వలగూడెం గ్రామానికి అత్యంత సన్నిహితులు శాఖమూరి రమేష్ గ్రామస్తుల సహాయంతో ట్రాక్టర్ పంపు సెట్లు ద్వారా నీళ్ల బయటికి పంపించి గుంత ఖాళీ చేసి మృతదేహాన్ని బయటకు తీశారు.